**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 14.06.2017.**

# <u>ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినం సందర్భంగా వృద్ధులతో ర్యాలి మరియు వృద్ధులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్</u>

ప్రస్తుత సమాజంలో వృద్ధాప్యంలో ఉన్న వారి పిల్లలు ఉండికూడా వారు ఎక్కడో దూరప్రదేశాలలో ఉండటం మరియు కొంతమంది వారి యెక్క ఆలనా పాలనా చూసుకోకపోవడం వలన నగరంలో జరిగే దొంగతనాలు మరియు దోపిడిలు వృద్ధులు ఉన్న ఇళ్ళలోనే ఎక్కువగా జరుగుతున్నాయి. వయోవృద్ధులకు ఎటువంటి ఇబ్బందులువచ్చినా వారు వారి బాదలను చెప్పుకోవడానికి సరైన ఆసరా లేక బాద పడుతున్నారు. ఇటువంటి ఇబ్బందులు నగరంలో ఉన్న వృద్ధులు పడకూడదనే ఒక మహోన్నత మైన సంకల్పంతో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారు ప్రత్యేకంగా వృద్ధమిత్ర అని వృద్ధులకు మేమున్నాం అనే ఒక బరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విషయం సుపరిచితమే.

ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఒక ఇన్స్‌పెక్టర్ మరియు ఇద్దరు సిబ్బందితోటి వృద్ధమిత్ర సెల్ ఏర్పాటు చేసి వారు ఆ స్టేషన్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఎటువంటి సహకారం కావాలన్నా అందిస్తుంటారు. మరియు వారి ఫోన్ నెంబర్లను ఆ స్టేషన్ పరిధిలో ఉన్న వృద్ధులకు తెలియ చేసి వారు ఎటువంటి ఇబ్బందులకు గురైనా వారు స్టేషన్‌కు వచ్చి మరియు స్టేషన్ దగ్గరే వేచిఉండాల్సిన అవసరం లేకుండా కేవలం స్టేషన్‌కు లేదా వారికి అందజేసిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలియపరచిన వెంటనే పోలీసులు వారి వద్దకు చేరుకుని వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తారు.

ఈ క్రమంలో భాగంగా 2017లో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యలయం వృద్ధులపై జరుగు మానసిక, శారిరక మరియు ఆర్ధిక పరమైన వేధింపులను గ్రహించి, వాటిని సమాజం నుంచి నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో వారిమీద జరిగే అగాయిత్యాలను ఒక మానవ హక్కుల ఉల్లంఘనగా భావించాలని పేర్కొంటూ, ప్రతి సంవత్సరం జూన్-15న ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినం అనే ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది.

ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్ గారు, ది.14.06.2017న షుమారు 1000 మంది వృద్ధులతో బందరు రోడ్డులోని, డి.వి మేనర్ నుండి ఎ-కన్వేక్షన్ హాల్ వరకు వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినం సందర్భంగా ర్యాలీని నిర్వహించడం జరిగింది, అంతే కాకుండా ర్యాలీలో పాల్గోన్న వృద్ధులకు వివిద ఆసుపత్రుల వారి సహకారంతో ఉచిత మేగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంప్ నందు వృద్ధులకు కంటి పరక్షలు, దంత పరిక్షలు, కిడ్నీ పరిక్షలు, కీళ్ళకు సంబందించిన పరిక్షలు మరియు వివిద రకాల మందుల పంపిణీ చేయడం జరిగింది. అదేవిదంగా బార్ అసోషియేషన్ వారి తరుపునుండి వృద్ధులకు కావలసిన చట్టపరమైన న్యాయ సలహాలపై అవగాహన కల్పించ జరిగింది, అదేవిధంగా యాక్సిస్ బ్యాంక్ మరియు ఎస్.బి.ఐ బ్యాంక్ వారు వృద్ధులకు ఆర్ధిక లావాదేవీల పై సలహాలు ఇవ్వడం జరిగింది.

**(మిగతాది 2వ పేజీలో....)**

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు, తూర్పు నియోజక వర్గ యం.ఎల్.ఎ శ్రీ గద్దే రాంమ్మోహనరావు గారు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షులు శ్రీమతి చెన్నుపాటి విద్య గారు, శ్రీమతి డాక్టర్. కీర్తి గారు, సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు శ్రీ ముకుంద రావు గారు, సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర రావు గారు, శ్రీ యం.సి.దాసు గారు మరియు విజయవాడ నగర డి.సి.పిలు శ్రీ పాలరాజు గారు, శ్రీ కాంతి రాణా టాటా గారు, శ్రీ జి.వి.జి అశోక్ కుమార్ గారు, ఎ.డి.సి.పి శ్రీ నాగరాజు గారు, ఎ.సి.పిలు శ్రీ ఎస్.రమేష్ బాబు గారు, శ్రీ సత్యానందం గారు, శ్రీ రామకృష్ణ గారు, శ్రీ విజయభాస్కర్ గారు, శ్రీ శ్రీనివాస రావు గారు, శ్రీ శ్రావణ్ కుమార్ గారు, శ్రీ వెంకటేశ్వర్లు గారు, శ్రీ జి.వి.రమణా గారు, శ్రీ గుణరామ్ గారు మరియు ఇతర పోలీసు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పోలీస్ కమీషనర్ గారు విజయవాడ నగర పోలీస్ కమీషనర్గా భాద్యతలను చేపట్టినప్పటి నుండి పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ చేసే విదంగా బాల్య మిత్ర, మహిళా మిత్ర, వృద్ధ మిత్ర అనే కార్యక్రమాలను ఏర్పాటు చేసి వాటిని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారు. జూన్-15న ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినంగా ప్రకటించింది. కాని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రపంచానికి మరియు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నందుకు చాలా సంతోషిస్తున్నాము.

వృద్ధులను వృద్ధులుగా కాక, విలువ కట్టలేని వ్యక్తులుగా సమాజానికి లభించిన అమూల్యమైన 'ఆస్థిగా' భావించాలని, వీరిని పండుటాకులుగా కాక పరిణతి చెందిన మనస్కులుగా స్వీకరించి వారి స్వీయానుభవాలనుండి భవిష్యత్ తరాలు తమ సమస్యల పరిష్కార మార్గాలను తీసుకోవాలని, వారు ఐశ్వర్యమును కాక అభిమానాన్ని కోరుకుంటారని గమనించి వారికి ప్రేమ అనురాగాలను పంచాలని, 'ఆస్థి' కొరకు వారిని వేధింపులకు గురిచేయకుండా వారే సమాజానికి ఎప్పటికీ నిలిచి ఉండే 'ఆస్థి' అని తలచి, వారు తరాల వారధులని, వారి పట్ల మనది బాధ్యత అని, వారు మనకు భారం కారని భావాంచాలి. మరయు "తల్లిదండ్రుల మరియు సీనియర్ పౌరుల నిర్వహణ సంక్షేమ చట్టం 2007" నందలి అంశముల ఆధారంగా చట్ట పరమైన చర్యలు కూడా తీసుకొనే వీలు ఉన్నదని గ్రహిచి, వృద్ధుల పట్ల వేధింపులు లేని సుహృద్భావ సమాజ నిర్మాణానికి అందరూ తమవంతు కృషి చేయాలి అని ఈ సందర్భంగా తెలిపారు.

పోలీసులు శాంతి భద్రత పరిరక్షణే కాకుండా ప్రజలకు ఎన్నో విధాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరదాయకమని అన్నారు. ఇటువంటి సేవాకర్యక్రమాల వల్ల ప్రజలకు పోలీసులు మరింత దగ్గర అవుతున్నారని చెప్పారు.

---xx---